ఎన్నో హోటళ్ళలో, ఎన్నో తోటల్లో, పార్కుల్లో మనస్ఫూర్తిగా తిరిగి తిరిగి అలసి, రాత్రి ఒంటిగంటకి ఇంటికి చేరుకుంది మోటారు. ఇంటికి వచ్చేలోగానే రమేశ్ హృదయంలో విడ హత్తుకొనిపోయింది. ఆవిడ చూపుల్లో ఏవో వాలలు వ్యక్తమతూన్నయి. అత్యంతసుందరమై కర్షణీయమైన ఆవిడ శరీరం రమేశ్‌కి, ఇదివరకు టె వేయిరెట్లు అందంగా కనిపించింది.

"రెండుగంటలు కావస్తోంది రమేశ్! ఇంత త్రి చీకట్లో పాపం ఇంటికేం వెడతావు లే, క్కడే పడుకో" అని అనునయిస్తూ అందావిడ.

రమేశ్ తను ఆడుతూన్నది నాటకమనే తి మరిచిపోయాడు. అతని శరీరం ఏదో వాహికకి తగుల్కొన్నట్టుగా వుంది. అతని సులో నిగ్రహించుకుందామన్నా వీల్లేనంత ద్రేకం పొంగుతోంది. అమాంతంగా లేచి, ణీ!" అంటూ విశాలమైన తన బాహువుల్లో ఆ ని బంధించి మైమరచిపోయాడు.

తెల్లవారకముందే లేచి యింట్లో ప్రవేశిం డు రమేశ్. ఎంతో అలసిపోయినవా డిలా ల్లులమంచానికి చేరగిలబడి, కోటు విప్పుతూంటే బులో ఏదో ఘనపదార్థం తగిలింది. తీసి చూశాడు... పది వందరూపాయల నోట్ల కట్ట... తన కళ్ళని తనే నమ్మలేకపోయాడు రమేశ్. ప్రస్తుతం అతనిలో ఒకేభావం పరుగెత్తుతోంది. అది. "నిజంగా ఇన్నాళ్ళూ తను మేల్కొనే వున్నట్టయితే, ఇలాంటి ఎన్నినోట్లకి అధికారి కాగలిగేవాడు కదా" అని మాత్రమే.

* * *

ప్రస్తుతం రమేశ్ జీతం నెలకి మూడువందలు. రామదయాల్ సేట్ కుమార్తెలూ, గృహిణీ, నౌకర్లూ అంతా రమేశ్‌ని విధిగా గౌరవించి తీర తారు. అతనిమీద ఇప్పుడే కంప్లెయింటూ సేట్జీకి అందదు. సేట్జీ గృహం ఎంతగా ఇప్పుడు కలకల్లాడుతోందో రమేశ్ ఇల్లూ అలానేవుంది. ఇప్పుడక్కడ ఆకలితో కుళ్ళి చచ్చే పరిస్థితిలేదు. కాంతికీ, చీకటికీ, గల తారతమ్యాలను సమీక్షిస్తూంటాడు రమేశ్ "నీవు తప్పుదోవన పడ్డావ్" అని అప్పుడప్పుడ అతని ఆత్మమాత్రం ఏదో అతనికి చెప్పి చూడబోతుంది. కాని, ఆ హెచ్చరిక వినే తీరిక రమేశ్ కిప్పుడులేదు. "తలలోతు పిచ్చికి నిదర్శనాలీ ఆత్మ ప్రబోధాలు" "ఇది బలహీనుల తత్వం" "నాదే సక్రమమార్గం" అని రమేశ్ సంతృప్తి పడతాడు...

---

స్కెచ్

# అంతు దొరకని సత్యం

వై. వి. శర్మ

"బాబూ! బిచ్చం పెట్టించండి" అన్నాడు హీనస్వరంతో ఓ ముష్టివాడు.

"వెధవా! దెయ్యంలాగున్నావ్? ముష్టి ఎత్తుకోకపోతే కూలిపని చేసుకోరాదూ?" అని కసురుకున్నాడు ధర్మరాజుగారు.

"చెయ్యడానికి ఓపికలేదు బాబూ. గుప్పెడు బియ్యంవేస్తే వెళ్ళిపోతా" అన్నాడు దీనంగా ముష్టివాడు.

"పో వెధవా, అన్నా పోరు యీ పాడు ముండాకొడుకులు. ఇటువంటివాళ్లు సంఘానికి వేరుపురుగులు" అన్నాడు ధర్మరాజు. ప్రక్కనున్న నేను ఆయన మాటలకు ఏమీ అంత ఆశ్చర్యపోలేదు. ఆయనకు ఎప్పుడూ ధర్మం చేసే అలవాటులేదని నాకు తెలుసు. అందుకే చాలామంది ఆయన్ని (అ) ధర్మరాజుగారని పిలుస్తూంటారు. "బాబూ" అని మళ్ళీ హెచ్చరించాడు ఆ ముష్టివాడు. కాని లాభం లేకపోయింది. వెళ్ళిపోతూ, "కూటికీ గుడ్డకీ నోచుకోకపోయినా, మాటంటే పడరయ్యోయ్" అని యీసడించాడు. ధర్మరాజు నాకేసి తిరిగి "చూశారూ! వాడికెంత పొగరో! అయినా వీ డెవడో చూడగా కమ్యూనిస్టు రకంలా కనిపిస్తున్నాడు!" అని అపహాస్యం చేశాడు. నాలో నేను నవ్వుకున్నాను.

నేనొక సంఘసేవకుణ్ణి. సమాజాన్ని సర్వోదయ ఆశయాలతో సముద్ధరించాలని నా ఉద్దేశ్యం. చాలాసార్లు ధర్మరాజుగార్ని పార్టీ ఫండ్సుకోసం అడుగుతుండేవాణ్ణి. సాధ్యమైనంత వరకూ తప్పించుకుని తిరుగుతూండేవారు. పొరపాటున కనబడితే, "తప్పక చూద్దాం" అనేవారు. అంతటి ఉదారబుద్ధి ఆయనది. ఎలాగో మెంబరుషిప్పు పావలా యిచ్చేవారు. రెండు వందల ఎకరాలమీద వచ్చే ఐవేజు ఏం చేస్తున్నారో! ధర్మంచేస్తే పుణ్యం, పురుషార్థం వస్తాయి అనేవాణ్ణి. దాని సమాధానంగా "ఈ రోజున డబ్బు ఉందికదా అని, దానాలకు ధర్మాలకు పార్టీలకోసం ఖర్చుపెడ్తా ననుకోండి. అప్పుడు నాకు కీర్తిప్రతిష్ఠలు హెచ్చుతాయి. సమాజంల్లో పెద్ద గౌరవస్థానాన్ని అలంకరిస్తానన్నమాట నిజమే. కాని అది అయిపోతే, ఈ గౌరవించిన సమాజమే నన్ను హీనంగా చూస్తుందికదా? ఎంతస్థాయికి మనం పోయినా, అక్కడ "స్వార్థం"అనే దేవత మనకు ప్రత్యక్షం అవుతూనే ఉంటుంది. పైగా డబ్బు అనే ఆరో ఇంద్రియం లేనిదే, తక్కిన పంచేంద్రియాలు పని చేయవన్నాడు సోమర్‌సెట్ మాఘమ్. అయినా, నాల్గయిదు ఎ. ఐ. సి. సి. సమావేశాలకు వందల కొలది గుంజుకోలేదూ..." అని యింకా ఉపన్యాసం సాగించుకుపోతూంటే, "మీరు చెప్పింది అక్షరాల నిజం. కాని ఒక్క విషయం. మీరు మన మాతృసంస్థ అయిన కాంగ్రెసుపైనున్న ద్వేషాన్ని, మీరిప్పుడు యేవగిస్తూన్న కమ్యూనిస్టుపార్టీ అనురాగంక్రింద జమకట్టకండీ" అన్నాను నవ్వుతూ. అలా యెప్పుడూ జరుగదన్నాడు.

మానవుడొక నియమితమైన పరిధిలో నడవాలి. దానికి కొన్ని "కట్టుబాట్లనే" ఇనుపకొయ్యలు. ఆపరిధి నతిక్రమించి, ఆ సంఘంచేసిన కట్టుబాట్లు నధిగమించి, అవతలనున్న ఈ విశాల విశ్వంలోకి రాప్రయత్నిస్తే, వారు, ఆ కా వ్యవస్థ పరిణామాలనుబట్టి, ఒక్కొక్కప్పుడే గొప్ప సంఘ సంస్కర్తలుగా, ఒక్కొక్కప్పుడు సంఘంల్లో విదూషకులుగా పరిణామంచెం తూంటారు. సంఘాన్ని కొన్ని విషయా సంస్కరించాల్సినమాట నిజమే. కాని ఆ సం రణ, కమ్యూనిస్టులనుకుంటూన్న విప్లవపరిణా, వల్ల రాదు. అనాదినుండీ వస్తూన్న యీ అచా రాలు అవరోధించటం అంత తేలికైన పని కాద ఈ మార్పులకు జరిగే మధ్య అవస్థలలో మానవు ఒక నియమానికి కట్టుబడి ఉండకపోవటం సహ అలాగేవచ్చింది కనీవినీ యెరుగని మా రాజుగారిలో.

జనరల్ ఎలక్షన్లలో కాంగ్రెసును బల ధర్మరాజు, విధిలేక పంచాయతీ ఎలక్ష కమ్యూనిష్టులను బలపర్చారు. ఈ విషయం నా చాలా ఆశ్చర్యాన్ని కలుగుజేసింది. దీనికి బల కారణంలేకపోలేదు. ధర్మరాజుగారిని కమ్యూ పార్టీ పంచాయితీప్రసిడెంటుపదవికి బలపర్చట "నిరుపేదల పెన్నిధి" "కార్మికకర్షక శ్రే రాజ్యం మానినాదం", "కమ్యూనిజస్థా మా అంతర్జాతీయ ఆశయం"— అన్నవా యీ "కేపిటలిస్టు"ని ఎలా బలపరిచిందా అన్న నా సందేహం.

సంవత్సరం అనంతరం మళ్ళీ నేను ఆయన కలుసుకున్నాను. ధర్మరాజుగారు అయిదు పచ్చ కాగితాలు తీసుకొచ్చి ఎవరో పెద్దమనుష్యు కిచ్చి నమస్కరించారు. వాళ్లు వెళ్ళిపోయి తర్వాత "వడ్డీ" కిచ్చారా అన్నాను. "అ ఏదో రాష్ట్రపార్టీ మీటింగులు జరుగుతున్నా యట. అందుకని తోచింది యిచ్చా" నన్నారు ఉత్సాహంతో. నా సందేహం ద్విగుణీకృతం అయింది. దీనికి పరమసత్యం ఏమిటా అని యిప్పటికీ ఆలోచిస్తూనే వున్నాను.

---

నీలో అంతర్లీనంగా ఉన్న శక్తుల్ని సద్వినియోగంచేసి, ఆ శక్తులు ఎంత మేరకు మంచిని ఇవ్వగలవో, అంత మంచినీ సమాజానికి అందివ్వడం నీ విధి. అంతకు ఎక్కువగాని, అంతకు తక్కువగాని సమాజం నీనుండి కోరదు. ఇందులో ఏ వ్యక్తిభాగం ఎంతో ఎవరికివారే నిర్ణయించుకోవాలి.—హామిల్టన్